ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 19 అక్టోబర్ 2024



# వైభవంగా గొట్టిపర్తి హిమాన్షు- చైత్రశ్రీల నిశ్చితార్థ వేడుకలు

- ఆశీస్సులు అందించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, సెక్రెటరీ ఆస్కాని మారుతీ సాగర్
- గోపా రాష్ట్ర శాఖ అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, సెక్రటరీ జీవీ శ్రీనివాస్
- ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాదుల మధుసూదన్, సెక్రెటరీ రమేష్ రావు
- గొట్టిపర్తి భాస్కర్ ఫ్యామిలీకి శుభాకాంక్షల వెల్లువ

హైదరాబాద్, అక్టోబర్ 18 (రోమింగ్ న్యూస్): రోమింగ్ న్యూస్ దినపత్రిక చీఫ్ ఎడిటర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు, గోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, ఎస్.వీ.ఎన్ ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి ల ప్రధమ పుత్రుడు క్రేజీ పిక్చర్ అధినేత గొట్టిపర్తి హిమాన్షు, చైత్రశ్రీ ల నిశ్చితార్థ కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతీ సాగర్, ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షులు సాదుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, గోపా రాష్ట్ర శాఖ అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనగామ జిల్లా రవాణా శాఖ అధికారి జీవీ. శ్రీనివాస్ గౌడ్ తో రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆలేరు బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి, బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు రచ్చ శ్రీనివాస్ పలు పార్టీలకు చెందిన నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపారు. హిమాన్షు, చైత్రశ్రీ లకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నతమైన ఆశయంతో అద్భుత విజయాలను అందుకోవాలని వారు ఈ సందర్భంగా ఆశీర్వదించారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నాదర్గుల్ కు చెందిన డి ఉమా మహేష్ గౌడ్ పద్మావతి ల కుమార్తె చైత్ర శ్రీతో హిమాంశు వివాహా నిశ్చితార్థ వేడుకలకు హైదరాబాదు బి.ఎన్.రెడ్డి నగర్ లోని హెూటల్ సంపూర్ణ గ్రాండ్ లో ఘనంగా నిర్వహించారు. ట్రస్మా సలహాదారులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు పల్లె వినయ్ కుమార్ గౌడ్, బోళ్ల శ్రీకాంత్, ట్రస్మా యాదాద్రి జిల్లా కోశాధికారి తీగల విజయలక్ష్మి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాస్ రెడ్డి లు నిశ్చితార్థవేడుకలకు కొత్త శోభను తీసుకువచ్చారు.

గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్, కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్, గోపా రాష్ట్ర నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, బతిని వినయ్ కుమార్ గౌడ్, ఎలమకంటి మీరయ్య గౌడ్, జీ. వేణుగౌడ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. యాదగిరిగుట్ట ఎస్.వీ.ఎస్ ఫౌండేషన్ అధ్యక్షులు గున్న సంజీవరెడ్డి, పారిశ్రామికవేత్త అంజయ్య యాదవ్ లు ఉన్నారు.

### ఆశీస్సులు అందించిన నేతలు...ఫ్యామిలీ మెంబెర్స్

యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, మాసాయిపేట మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ గొట్టిపర్తి జయమ్మ బాలరాజ్ గౌడ్, నాయకులు కోల రాములు గౌడ్, కళ్లెం జహంగీర్ గౌడ్,కళ్లెం బాబురావు గౌడ్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుణగంటి బాబురావు, లైన్మెన్ బాబురావు, మాసాయిపేట పాల సహకార సంఘం మాజీ చైర్మన్ గొట్టిపర్తి మల్లేశం గౌడ్, స్థలాం తెలంగాణ ఎడిటర్ గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గొట్టిపర్తి భాగ్యమ్మ శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు అవారు నాగేందర్, ఉత్తమ ఎల్ఐసి ఏజెంట్ బత్తి సుబ్బారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ గొట్టిపర్తి ఉపేందర్ గౌడ్, గడ్డమీది లవ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రోగ్రాం చైర్మన్, ఎస్.వీ.ఎన్ డైరక్టర్ గొట్టిపర్తి వృతీక్, ప్రోగ్రాం మెంబర్స్ బైరి నరసింహులు గౌడ్, గొట్టిపర్తి ఉపేందర్ గౌడ్, గొట్టిపర్తి చిన్న బాలరాజు గౌడ్, గొట్టిపర్తి రమేష్, గొట్టిపర్తి బాల నరసయ్య, గడ్డమీద లవకుమార్, డీ. ఉమా మహేష్, డీ. నాని తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### కృతజ్ఞతలు తెలిపిన భాస్కర్ మాధురి దంపతులు

హిమాన్షు, చైత్రశ్రీల నిశ్చితార్థ వేడుకలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గొట్టిపర్తి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యాసంస్థల వ్యవహర్తలు, గోపా రాష్ట్ర కమిటీ నాయకులకు గొట్టిపర్తి భాస్కర్ మాధురి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హిమాన్షు, చైత్రశ్రీల వివాహాన్ని నవంబర్ నెల 3న సుముహూర్తంగా వారి జాతకాల అనుసారంగా పండితులు నిర్ణయించారు.

















